**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 271 | శుక్రవారం 02-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

### వాహనం అదపుతప్ప బోల్తా..నలుగురు మృతి

**భోపాల్,మే1:** మధ్యప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివపురి జిల్లా రిజోడా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గుణ జిల్లాలోని మావాన్‌లో ఓ వివాహ కార్యక్రమానికి వెళ్లి...తిరుగు ప్రయాణంలో భదౌరా పట్టణానికి సమీపంలోకి రాగానే రోడ్డుపై పశువులను తప్పించబోయే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం భోపాల్ తరలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. మృతులను గోవింద రఘువంశీ (28), సోనూ రఘువంశీ (35), వీరు కుశ్వాష్ (24), హితేశ్ బైరాగి (24)గా గుర్తించారు.

# సమ్మె ఆలోచన విరమించుకోండి

**- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది - సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే**

**- గత అప్పలకు వడ్డీల కోసం అప్పలు చేస్తున్నాం - మేడే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,మే1:** ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం





చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు.. కానీ కట్టిన మూడేళ్లకే కూలి పోయింది అని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి లక్ష రెండు వేల కోట్లు- అప్పు తెచ్చిన.. వడ్డీలు కట్టడానికే సరిపోతుంది.. ఏ పథకం అయినా ఆగిందా?.. అని ముఖ్యమంత్రి రేవంత్ ప్రశ్నించారు. ఇక, ఖజానా అంతా లూటీ చేసినా ఏ పథకం ఆగలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పేద ప్రజల ఇండ్లో సన్న బియ్యం ఇస్తున్నాం.. గుజరాత్ లో కూడా ఏడాదిలో 58 వేల ఉద్యోగాలు ఇచ్చారా?.. నేను ఇచ్చిన.. మనం దివాలా తీశాం.. కేసీఆర్ కుటు-ంబం మాత్రం కోట్లు- వెనకేసుకున్నారు అని ఆరోపించారు. గతంలో మీ ఫోన్ లు స్వేచ్ఛగా మాట్లాడుకున్నారా.. ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుకుంటు-న్నారు.. స్వేచ్ఛ, సంక్షేమం ఇచ్చినం మేమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఆర్టీసీ కార్మికులు పంథానికి పోకండని సూచించారు. మిమ్మల్ని ఆదుకుంటాం.. మీ సమస్యలు మంత్రితో మాట్లాడండి.. లేదంటే నా దగ్గర ఉన్న ఖజానా మీకు ఇస్తా.. మీరే చూసి చెప్పండి అన్నారు. బడ్జెట్ పద్మనాభం లాగా తయారైంది నా పరిస్థితి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

**వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ**

**హాజరైన చిత్రరంగ ప్రముఖులు**



**ముంబయి,మే1:** భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు. ఈ సదస్సును ప్రధాని మోడీ గురువారం ప్రారంభించగా, కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం, గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అంటూ వివరించారు. గత వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి కూడా చేరుకుందని ప్రధాని స్పష్టం చేశారు. ఈ సమ్మిట్‌లో బాలీవుడ్ నటు-లు అమితాబ్ బచ్చన్ , రణ్‌బీర్ కపూర్ , దీపికా పదుకొనే, ప్రియాంక చోప్రా, రజనీకాంత్, చిరంజీవి, మోహన్ లాల్ సహా ఇతర ప్రపంచ తారలు పాల్గొన్నారు. అయితే రజనీకాంత్, మోహన్ లాల్, హేమ మాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి, మోహన్ లాల్ కలిసి ఓ గ్రూప్ ఫోటో దిగారు. ఈ పిక్ ఎంతగానో ఆకట్టు-కుంది. చాలా రోజుల తర్వాత ఆ నాటి సీనియర్ హీరోలు అందరు కలిసి ఇలా ఫొటో దిగగా, ఇప్పుడు ఈ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అలనాటి స్టార్స్ ఇలా ఒకే గ్రూప్ పిక్‌లో చూడడం చాలా ఆనందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బుధవారమే చిరంజీవి ఈ కార్యక్రమం కోసం హైదరాబాద్ నుంచి ముంబయి చేరుకున్నారు. ఆయనకి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. వేవ్స్ సమ్మిట్‌కి చిరు చాలా సింపుల్‌గానే వెళ్లారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో ఓటర్ అనుసంధానం**




**న్యూఢిల్లీ,మే1:** ఓటర్ల జాబితాను నవీకరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాను జనన, మరణ ధ్రువీకరణ రికార్డులతో అనుసంధానం చేయనున్నట్లు ఇసి గురువారం ప్రకటించింది. ఓటర్ల జాబితాలో పవిత్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారత రిజిస్ట్రార్ జనరల్ నుండి ఎలక్ట్రానిక్‌గా ఎప్పటికప్పుడు మరణ నమోదు డేటాను సేకరించి, ఓటర్ల జాబితాను నవీకరిస్తామని వెల్లడించింది. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరణాల గురించి సకాలంలో సమాచారం అందుకుంటారని, మరణించిన వారి బంధువుల నుండి అభ్యర్థన వచ్చే వరకు వేచి చూడకుండా బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధృవీకరించడానికి వీలు కలుగుతుందని పేర్కొంది. 1960 ఓటర్ల నమోదు నిబంధనలు, 1969 జనన మరణాల నమోదు చట్టం ప్రకారం ఇటు-వంటి సేకరించే అధికారం ఇసికి ఉంది. ఓటరు సమాచార స్లిప్ లను ఓటర్లకు నచ్చేలా మార్చేందుకు కొత్త డిజైన్‌లను రూపొందించాలని కూడా నిర్ణయించినట్లు- తెలిపింది. ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్‌లను మరింత స్పష్టంగా కనిపించేలా ఫాంట్ సైజ్‌ను పెంచనున్నామని, దీంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్‌ను సులభంగా గుర్తించవచ్చని, పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాలో వారి పేర్లను సమర్థవంతంగా గుర్తించవచ్చని పేర్కొంది. ఎన్నికల నిబంధనలు-1960, జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు- తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు- అటు- పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటు-ంది. దీంతోపాటు- బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

## నేడు అమరావతి పునర్నిర్మాణ సభ

**58 వేల కోట్ల విలువైన పనులకు మోడీ శంఖుస్థాపన**

**భారీగా ఏర్పాట్లు చేసిన కూటమి ప్రభుత్వం**

**అమరావతి,మే1** ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం గురువారం జరగనుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ఇది ప్రాంభం కానుంది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన కేవలం గంటా 25 నిమిషాలు పాటు ఉండనుంది. ఈ సందర్భంగా 58 వేల కోట్ల విలువైన పనుల శంఖుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ప్రధాని మోడీ చేతుల మీద జరగనున్నాయి. రాజధాని అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని రానున్న తరుణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవాడ కలెక్టరేట్లో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. మోడీ అమరావతి పర్యటనను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా ప్రజా ప్రతినిధులకు మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి దిశానిర్దేశర చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు.

# కెటిఆర్‌కు లండన్ ఆహ్వానం

**ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ నుంచి పిలుపు**



**హైదరాబాద్,మే1:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు మరో ప్రతిష్టాత్మక సమావేశానికి హాజరుకానున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు- ఆక్స్ ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కెటిఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు- భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటు-ందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీ-ఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీ-ఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చా-టొ-చ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

# బలగాల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

**పహల్గామ్ ఘటనపై వ్యాజ్యంపై సుప్రీం ఆగ్రహం**



**న్యూఢిల్లీ,మే1:** వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చాలా క్లిష్ట సమయం. ఉగ్రవాదంపై పోరులో ప్రతి పౌరుడు చేతులు కలపాలి. ఇలాంటి పిటిషన్లు దాఖలు చేసేటప్పుడు కాస్త బాధ్యతతో వ్యవహరించండి. అందులో సున్నితత్వాన్ని అర్థం చేసుకోండి. ఇలాంటి చర్యలతో మన బలగాల ఆత్మస్థయిస్తైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా? మీక్కూడా దేశంపై బాధ్యత ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దని ధర్మాసనం సూచించింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ముష్కరులు జరిపిన పాశవిక దాడితో యావత్ దేశం ఉలిక్కి పడింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని దేశమంతా ఒక్కటైంది. ఈ నేపథ్యంలో పహల్గాం దాడి పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి వ్యాజ్యాలతో మన భద్రతా బలగాల స్తైర్యాన్ని దెబ్బతీయాలనుకుంటున్నారా అని కోర్టు పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి అంశాలను న్యాయ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించొద్దని, ఉగ్రవాద ఘటనల విచారణకు జడ్జీలు నిపుణులు కారని ధర్మాసనం వెల్లడించింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థుల భద్రత కోసమే తాను ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేసినట్లు- పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. విద్యార్థుల కోసమే అయితే హైకోర్టులకు వెళ్లొచ్చని తెలిపింది. కోర్టు సూచనలతో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంకు దగ్గర్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో ఓ కశ్మీరీ సహా 26 మంది ప్రాణలు కోల్పోయారు. ఈ దాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి గట్టిగా బదులిస్తామని భారత్ స్పష్టంగా చెప్పింది.

## కులగణను ఏనాడూ పట్టించుకోని కాంగ్రెస్

**ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మే1:** బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు. ఇది రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డికి భయపడి తీసుకున్న నిర్ణయం కాదు. సామాజిక న్యాయానికి భాజపా కట్టుబడి ఉన్నందున కులగణన నిర్ణయం తీసుకున్నాం. కాంగ్రెస్‌లా.. ముస్లింలను బీసీల జనాభాలో చేర్చి మోసం చేయం. తెలంగాణ, కర్ణాటకలో కులగణనను కాంగ్రెస్ తూతూమంత్రంగా చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది నిజమైన కులగణన కాదు' అని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో జరగబోయే జనగణనలో కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.. ప్రధానికి హృదయపూర్వక ధన్యవాదాలు.. దేశంలో సానుకూలమైన మార్పుకు, కులగణన.. చరిత్రాత్మకమైన కులగణన, చరిత్ర పుటల్లో నిలిచిపోనుంది అన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాటకాలకు తెరలేపుతున్నారు.. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లకు సంబంధించి, కుట్రలు కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. అలాగే, ముస్లింలను తీసుకెళ్లి బీసీల్లో చేర్చడం దారణం.. కాంగ్రెస్ అన్ని తప్పుడు నిర్ణయాలు చేసింది.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

### సిపిఎం మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ గారు



**తొవ్వ, సంస్థన్ నారాయణ్ పూర్,ప్రతినిధి, మే 01:**
సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ చింతకాయల నరసింహ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరించే విధంగా కార్పొరేట్ బడా వ్యాపారవేత్తలకు కొమ్ముకాస్తున్నాయన్నారు నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల అంజయ్య మారయ్య కోల పుల్లయ్య చింతకాయల నరసింహ చింతకాయల లింగస్వామి చింతకాయల సత్తయ్య జింకల మహేష్ పరసగోని అంజయ్య పొదిలి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాల్లో దండు మైలారం విద్యార్థులకు అభినందనలు



**తొవ్వ, మంచాల. మే 01**
పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన జిల్లా పరిషత్ దండుమైలారం పాఠశాల విద్యార్థులను హెడ్ మాస్టార్ గోవర్ధన్ అభినందించారు. దండు మైలారం పాఠశాల విద్యార్థులు బుధవారం నాడు వే లువరించిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విషయం లో పాఠశాల విద్యార్థులను గురువారం ఉదయం పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆశీర్వదించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూపదవ తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్స్ గా నిలిచిన విద్యార్థులు దినేష్ కార్తీక్ 551, సౌమ్యశ్రీ 546, అక్షర 541, శ్రవణ్ 524, వైష్ణవి 505 మార్కులతో మొత్తం 5 గురు విద్యార్థులు పాఠశాలలో 500 పైగా మార్కులు సాధించి, 92 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం, అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు స్వీట్లు పంచి అభినందించడం పాటు వచ్చే సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తామని, దండుమైలారం గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, నాణ్యమైన విద్యతోపాటు సమగ్ర అభివృద్ధిని పొందుటకు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు ??ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేష్, వెంకట రమణ పూజరి రమేష్ లు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం.

## ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులను అభినందించిన ఉపసంచాలకులు దేశి రామ్



**తొవ్వ,మహబూబాబాద్,మే.1**
గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదు వుకున్న విద్యార్థులు తమ ఉపా ధ్యాయుల మార్గదర్శకంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించడం అభినం దనీయమని అన్నారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన అందిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ , ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రా మిశ్రా పర్యవేక్షణలో వారి, సలహా సూచనల మేరకు 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూళ్ళలో, హాస్టల్లలో, బెస్ట్ అవేలబుల్ స్కూళ్లలో చదువుతున్న 939 విద్యార్థిని విద్యార్దులకు గాను 933 విద్యార్దులు ఉత్తీర్ణత పొంది 99.36 ఉత్తీర్ణత శాతం సాదించి రాష్ట్రములోనే మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ప్రథమ స్థానంలో నిలిచేలా చేశారని అన్నారు ఇందులో బాలుర ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్ నుండి గాపెల్లి భరత్ 600 మార్కులకు గాను 571 మార్కులు రాగా, బాలికల ఆశ్రమ హైస్కూల్, మహబూబాబాద్ నుండి తేజావత్ అక్షితకు 563, ముత్యాలమ్మ గూడెం గుగులోతు అఖిలకు 561 మార్కులు వచ్చాయని తెలిపారు.

## కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండ

### తొర్రూరు పట్టణంలో ఘనంగా మేడే వేడుకలు

### ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ, జెండా ఆవిష్కరణ

**తొవ్వ, పాలకుర్తి,ప్రతినిధి, మే 01**





కార్మికుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ ముఖ్యపాత్ర పోషించిందని దేశంలో కార్మికుల హక్కులను కాపాడడం కోసం అనేక చట్టాలను తీసుకువచ్చిందని ఐఎన్టీయూసీ నాయకులు అన్నారు. గురువారంపాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కార్మికుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు పట్టణంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి కూరగాయల మార్కెట్ వరకు డప్పు చప్పులతో, టపకాయలను కాలుస్తూ, భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని కార్మికులు దేశానికి కదలికైన శక్తి శ్రమకు గౌరవం ఇవ్వాలని అన్నారు. మార్కెట్ ప్రాంతంలో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి, మేడే పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నేతలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# కార్మికుల హక్కులు కాలరాస్తే

### ప్రభుత్వాలపై ప్రతిఘటించాలె - కార్మిక సంఘాల నేతల పిలుపు

### మండల కేంద్రంలో ఘనంగా కార్మిక దినోత్సవం

**తొవ్వ, నెల్లికుదురు, మే 01**



కార్మికుల హక్కులు కాల రాస్తే ప్రభుత్వాలపై ప్రతిఘటించాలని ఏఐటియుసి, సిఐటియు, ఐ ఎఫ్ టి యు, అనుబంధ సంఘాల నేతలు వరిపల్లి వెంకన్న, ఈసం పెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, ఆశోద భాస్కర్, ఆలకుంట్ల సాయిలు, తొట్ల వెంకటలక్ష్మి, చిర్ర లక్ష్మీనరసమ్మ, లు కార్మికులకు పిలుపునిచ్చారు. మే డే ను పురస్కరించుకొని మండల కేంద్రంలో కార్మిక సంఘాల నేతలు జెండాలను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ చికాగో నగరాన అసువులు బాసిన అమరుల త్యాగాలకు గుర్తుగా మే డే జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన శాస్తి జరుగుతుందన్నారు. కార్మికులంతా ఐక్యంగా హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, హమాలి, ఆటో, అంగన్వాడి, తదితర సంఘాల నేతలు బైస స్వామి, తూటి వెంకటరెడ్డి, పెరుమాండ్ల తిలక్ బాబు, ఇరుగు అనిల్, ముంజంపల్లి వీరన్న, చిర్ర సత్యనారాయణ, నల్లని పాపారావు, తదితరులు ఉన్నారు.

## నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**తొవ్వ,కేసముద్రం, మే 01:**



కేసముద్రం మున్సిపాలిటీ కే సముద్రం విలేజ్ లో విశ్వబ్రాహ్మణ సంఘం నూతనంగా నిర్మించబోతున్న శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం మరియు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయము మరియు శ్రీ సరస్వతి దేవి అమ్మవార్ల నూతన దేవాలయములకు గాను గురువారం భూమి పూజ శిలా న్యాస శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొనడం జరిగింది, వారితోపాటు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న, దస్రు నాయక్, శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాతో సత్కరించడం జరిగింది, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి గొప్ప మహోత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులకు మరియు కమిటీ సభ్యులను అభినందించారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేయాలంటే చాలా కష్టతరమైన కార్యచరణ ఎంతో కష్టంతో కూడుకున్న కార్యక్రమం చేపట్టారు అని మీరంతా సమైక్యంగా ఉండి ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అప్పుడే అనుకున్న కార్యచరణ సిద్ధిస్తుందని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సంకేపల్లి నారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, లక్కాకుల నరసయ్య, బుర్ర నాగిరెడ్డి, కమటం సురయ్య, కనుకుల రాంబాబు, మరియు విశ్వబ్రాహ్మణ సంఘం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి: మే 01**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 4వ తేదీన కరీంనగర్ లో నిర్వహించు ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. గురువారం వారు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి ఉద్యమకారులకు అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య, కదిరేని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహాది కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, మే01**



ఖానా పురం మండలంలోని పలు వివాహాది కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కోడి తి మాట్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుగులోత్ సురేష్, రక్షిత ఏ నూతన దంపతుల వివాహ వేడుక హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మెట్రో న్యూస్ రిపోర్టర్ భానోత్ సురేష్ బామ్మర్ది చిలుకమ్మనగర్ గ్రామానికి చెందిన శ్రీను, జమున వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముంగవారి పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త క్రీస్తు శేషులు మారబోయిన శ్రీను మృతిచెందాగ దశదినకర్మ కు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు బత్తిని స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు గుగులోత్ బాలు నాయక్, మహిళా నాయకురాలు శాంతమ్మ, మాజీ సర్పంచ్ గుగులోత్ సుమన్, లావుడియా రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్, పైన్ల యాదగిరి, సొసైటీ డైరెక్టర్ భూష బోయిన రాజు, పార్టీ నాయకులు గొంది నరసయ్య, మక్కా వెంకన్న, మేకల శ్రీను, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను సన్మానించిన కలెక్టర్



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :మే 01**
యాదాద్రి భువనగిరి జిల్లా 2024 - 25 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శ్రీ యం. హనుమంతరావు గారు సన్మానించారు. జిల్లాలో మొత్తం ఐదుగురు విద్యార్థులు బహుమతి పొందగా అందులో ముగ్గురు విద్యార్థులు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందినవారు కావడం విశేషం. వారిలో సంగిశెట్టి ధీరజ్ కుమార్(%వీుజ%,) శ్రేష్ట (%జజుజ%) ,నందిని (%మీుు%). అత్యధిక మార్కులు పొంది జిల్లా కలెక్టర్ శ్రీ యం. హనుమంతరావు గారిచే అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభను చూపినందుకు ప్రోత్సహిస్తూ విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ఇచ్చి అభినందించారు. అలాగే కళాశాల ప్రధానాచార్యులను మరియు కళాశాల అధ్యాపకులను ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్డిఓ, వెల్ఫేర్ ఆఫీసర్, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ శ్రీమతి రమణి గారు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఎం-సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 01**
చికాగోలో కార్మికులు చిందిన రక్తం త్యాగ ఫలితాంగా వచ్చిన మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో మేడే ఉత్సవాల సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం, సీఐటీయు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణలు జరిపారు. పని గంటలు తగ్గించాలని చికాగో నగరంలో పోరాడిన వీరుల బలిదానంతో మేడే ఏర్పడిందని ఇప్పటికీ కార్మికులకు చేసిన పనికి కనీస పనికి కనీస వేతనం దక్కాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. కనీస వేతన నెలకు 26వేల రూపాయలు అందించాలని అన్నారు.

**సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**
సీఐటియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన సంఘటీత, అసంఘటీత కార్మిక రంగాలు భవన నిర్మాణ కార్మికులు, హమాలి, గ్రామ పంచాయంతి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సంఘాలు జండా ఆవిష్కరణ జరిపారు. సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేసి కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమతు, బోయిని ఆనంద్, నాయకులు గాదె నరేందర్, నాగటి ఉపేందర్, మీర్ ఖాజా అలీ, గన్నేబోయిన విజయ భాస్కర్,నీల అయిలయ్య,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు, సీఐటీయు జిల్లా నాయకులు బందెల బిక్షం,గ్రామ పంచాయతి కార్మిక సంఘం నాయకులు నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాలా రమేష్, గొల్లూరి నాగరాజు, హమాలి సంఘం నాయకులు గొరిగే అంజయ్య, నాగటి అంజయ్య, నాయకులు పల్లె సత్యం, గంజి అశోక్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### సిఐటియు, సిపిఎం అధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



**తొవ్వ,గార్ల మే 01**
సిఐటియు,సిపిఎం అధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గార్ల పట్టణ పురవీధులలో ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరల ను ధరించి భారీ ప్రదర్శన నిర్వహించారు. పలు సెంటర్ లలో ఎర్రజెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అక్రమంగా తీసుక వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, నాయకులు కె.ఈశ్వర్ లింగం, యం.సుందర్ కుమార్, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, ఎ.వీరాస్వామి, ఐ.గోవింద్,బి.అప్పిరెడ్డి,ఎల్లయ్య, ఎ.రామకృష్ణ,నాగరాజు, రామకృష్ణ, మోహన్, సుజాత, ఉమావతి,సత్యం, మౌలానా, నరసింహారావు,మల్లయ్య మేస్త్రి లు,వివిధ రంగాల కార్మికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్క బావలను చూసి వెళ్తు ఒకరు

### ఐకెపి వద్ద ధాన్యాన్ని చూడడానికి వెళుతూ ఒకరు ఇద్దరు మృతి

### రాంగ్ రూట్లో వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు!

**తొవ్వ, నెల్లికుదురు, మే 01**



మండలంలోని కాశ్య తండా, మునిగలవేడు స్టేజి సమీపంలో వాహనాలు ఢీకొని చికిత్స పొందుతూ ఇరువురు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపిన కథనం ప్రకారం పులసాని విష్ణువర్ధన్ రెడ్డి (40) హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ తన స్వగ్రామమైన సిరోలు మండలం కాంపల్లి గ్రామానికి వెలు తుండగా మార్గ మధ్యలో ఉన్న తన భావగారైన పార్వతమ్మ గూడెం గ్రామానికి చెందిన పరిపాటి వెంకటరెడ్డి స్వగృహానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపైవెళుతున్న క్రమంలో కాస్య తండా వద్ద అకస్మాత్తుగా వరిగడ్డి లోడుతో ఉన్న ట్రాక్టర్ ఒక్కసారిగా రావడంతో అదుపుతప్పి క్రింద పడడంతో తలకు బలమైన గాయాలు కాగా మహబూబాబాద్ లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడి తల్లి రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు మృతికి కారణమైన.ధర్మ తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బానోతు లక్ష్మణ్ పై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మండలంలోని మునిగల వీడు గ్రామానికి చెందిన ఉప్పర బోయిన పరశురాములు(59) ఈనెల 25వ తేదీన గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తన ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న క్రమంలో శ్రీరామగిరి గ్రామానికి చెందిన మందుల వెంకన్న పల్సర్ బైక్ పై అధిక వేగంతో రాంగ్ రూట్లో వెళ్తున్న క్రమంలో రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో పరుశురాములు తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా ఏప్రిల్ 30 రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి బంధువు ఈద వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు మృతికి కారణమైన మందుల వెంకన్న పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## మృతురాలి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే వేముల

**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: మే 01**



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి నకిరేకల్ ఎమ్మెల్యే మానవత్వం చాటుకున్నారు. రామన్నపేట మండలంలోని కొత్తగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జవ్వాజి వెంకట లక్ష్మమ్మబుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న విషయం గ్రామంలో ఉన్నటువంటి నాయకులు శంబాల వెంకటేశం, చిల్లర కైలాసం, ఇతర సభ్యులు ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి, పెద్ద మనసుతో ఆ కుటుంబానికి నేను అండగా ఉంటానని తక్షణమే రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం శంభాల వెంకటేశం ద్వారా అందించారు. ఇక మీదట ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం కి వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని గ్రామంలో విరాళాలు సేకరించి రూ.22500/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

**మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి సబిత ఎస్ శిరీషాల పిలుపు**

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :మే 01**




రామన్నపేట మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్స్ సివిల్ జడ్జ్ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి సబితా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్ సిరీషాలు పాల్గొని మాట్లాడుతూ శ్రమయే సమాజానికి మూలమని కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యజమాన్యం చూడాలని,కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు సమస్యలు పరిష్కారం కాకపోతే మండల లీగల్ సర్వీస్ కామిటి జోక్యం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్ ఉపాధ్యక్షులు యాదయ్య లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి అశోక్ కుమార్ బి డేవిడ్ దినేష్ కుమార్ ఎన్ స్వామి దంతూరి సత్తయ్య రమేష్ గడ్డం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం కోర్టు పోలీసు సిబ్బంది భవన నిర్మాణ గ్రామపంచాయతీ ఇతర కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొ న్న బిఆర్ఎస్ నాయకులు

**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, మే01:**



బుధరావుపేట ఎస్సీ కాలనీ కి చెందిన కొమ్ము నరసయ్య దశదిన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలమారి నాగరాజు, మాజీ వార్డు సభ్యులు సోమారపు రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తిని శాంతి కుమార్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం వీరస్వామి, ప్రణయ్, వినయ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## దిశదినకర్మ ఆర్థిక సహాయం 18300 రూపాయలు

**అందించిన బిఆర్ఎస్ నాయకులు - ఓడిసిఎంఎస్ రామస్వామి నాయక్**

**మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు**



**తొవ్వ, ఖానాపురం, ప్రతినిధి, మే01:**

మంగళ వారి పేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి చెందిన మరబోయిన శ్రీనివాస్ దిశదినకర్మకు హాజరై వారి కుటుంబానికి 18300 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఓడి సి ఎం ఎస్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదగిరి, సొసైటీ డైరెక్టర్ భూష బోయిన రాజు, మాజీ సర్పంచ్ ఎల్ రమేష్, ఉప సర్పంచ్ దెబ్బేట ఉపేందర్, యూత్ అధ్యక్షులు బొల్లు మురళి, మక్క పెద్ద వెంకన్న, తోట్లవెంకన్న, కమలాకర్, కే స్వామి, భూష బోయిన రవి, పి యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురం లో ఘనంగా మేడే వేడుకలు.




**తొవ్వ.పాలకుర్తి. మే 01:**

తొర్రూర్ మండలం ఖానాపురం గ్రామంలో గ్రామంలో ఘనంగా మే డే ఉత్సవాలు నిర్వహించారుమేడే సందర్భంగా సిపిఎం, సిఐటియు పార్టీ గ్రామ కమిటీ ల ఆధ్వర్యంలో ఘనంగా కార్మికులకు అండగా ఉండే ఎర్రజెండాను ఆవిష్కరించారు ఆవిష్కరణ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, పాల్గొని మే డే ఉద్దేశన్ని విశిష్ట తను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కార్యదర్శి దొమ్మటి సోమయ్య, నాయకులు మై పాషా,బడేటి ఏకాంతం, నారా బోయిన శ్రీను, గ్రామ కార్మికులు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్

**సెక్రటరీ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (విజయవాడ ) వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.**

**ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాంగి. శ్రీను.**



**అల్లూరి జిల్లా చింతపల్లి. తొవ్వ న్యూస్ మే 01 :**

– జీ.వో నెంబర్ 3, మెగా డీఎస్సీ సాధన కమిటీ ఆధ్వర్యంలో రంప చోడవరం ఐ.టీ.డీ.ఏ. వద్ద జరిగిన చర్చ కార్యక్రమంలో వినతిపత్రం అందజేయడం జరిగిందని పాంగి శ్రీను తెలిపారు. ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాల విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరడం జరిగింది. ఆయన కూడా సానుకూలంగా స్పందించి ఈ సమస్య ప్రాథమిక విద్య వ్యవస్థ చాలా కీలకమైనది కాబట్టి తప్పకుండా ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో పాత్రికేయులతో మాట్లాడుతూ పాడేరు ఐ.టీ.డీ.ఏ. పరిధిలో 676 మంది విధులు నిర్వహిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 1327 మంది గత ఐదు సంవత్సరాల కాలం నుండి అనగా 2019 సంవత్సరముల కాలం నుండి విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో జీవనం గడుపుతూ నిధులు నిర్వహిస్తున్నారు.పాడేరు ఐ.టి.డి.ఏ. పరిధిలో ఆదివాసి మాతృభాషలైన కువి, ఆదివాసి ఒరియా, కొండ బాష, పార్వతిపురం సీతంపేటలో ఐ.టీ.డీ.ఏ. ల పరిధిలో సవర భాష,కే.ఆర్. పురం ఐ.టి.డి.ఏ. పరిధిలో కోయ భాష, రంపచోడవరం ఐ.టీ.డీ.ఏ. పరిధిలో కోయ భాష, మైదాన ప్రాంతంలో ఉన్న శ్రీశైలం, కడప, కర్నూలు, నెల్లూరు ప్రాంతాలలో సుగాలి భాషలలో మాతృ భాష విద్యా వ్యవస్థ నడుపుతున్నాయి. నాడు పదవ తరగతి అర్హతతో స్థానిక యువతి యువకులను ఐ.టీ.డీ.ఏ.ల ద్వారానియమించారు.నేడు బీఈడీ,డైట్, డిగ్రీ ఉన్నత చదువులు చదివి బోధించడం వల్ల ప్రాథమిక విద్యలో గిరిజన భాషలకు విద్యార్థుల అభ్యసించే భాషకు వంతెన లాగా ఉపయోగపడుతుంది. అందువలన ప్రాథమిక విద్యలోనాణ్యత నైపుణ్యత పెరిగింది అన్నారు. చాలా పాఠశాలలలో ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కూడా ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయులతోనే నడుపుతున్నారు అందువల్లనే గ్రామీణ ప్రాంతంలో విద్యార్థుల డ్రాప్ శాతం కూడా తగ్గింది. ఇంత విశిష్టమైన సేవలు అందిస్తున్న ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయులకు వారి డిమాండ్లను నెరవేర్చాలని ఈరోజు రంపచోడవరం ఐ.టీ.డీ.ఏ.వద్ద జరిగిన చర్చలో భాగంగా గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స గారు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సురేంద్ర గారు,ఆదివాసీ మాతృ భాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీను, రాష్ట్ర కోశాధికారి ఎస్.సత్తిబాబు పాల్గొనడం జరిగిందన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తే 50 సైకిళ్ళు పంపిణీ

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి జిల్లా రామన్నపేట తొవ్వ, మే 01:**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన 5 మందికి యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సైకిళ్లు పంపిణీ చేశారు. జిల్లాలో వచ్చే ఏడాది ప్రతి కళాశాలలో నూటికి నూరు శాతం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధిస్తే 50 సైకిళ్లు ఇస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటకు చెందిన ధీరజ్ కుమార్ ఎంపీసీ 98.09%, ఎస్ వి ప్రభుత్వ జూనియర్ కళాశాల వలిగొండ కు చెందిన గంజి సరస్వతి బిపిసి 96.59%, ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టకు చెందిన అభిలాష హెచ్. ఈ సి 93.40%, ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటకు చెందిన శ్రేష్ట సి.ఈ.సి 91.60%, ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటకు చెందిన నందిని %మీూ% 98.80% లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు అభినందించారు.విద్యార్థులను వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం సమక్షంలో ఘనంగా సన్మానించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాల కళాశాల ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీ, పాంప్లెట్ల ద్వారా అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలను పొందుపరిచి విస్తృత ప్రచారం చేపట్టి ప్రభుత్వ కళాశాలలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారీగా సంబంధిత ప్రిన్సిపల్స్ ను కలెక్టర్ సమీక్షిస్తూ కళాశాల వారీగా వచ్చిన శాతమే కాకుండా కళాశాలలో అందరూ పాస్ అయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మొదటి ,రెండు సంవత్సరాలలో ఫెయిల్ అయిన విద్యార్థుల పైన ఉపాధ్యాయులు ఎక్కువ శ్రద్ధ పెట్టి వారిని వేకప్ కాల్ ద్వారా చదివించి సప్లమెంటరీ పరీక్షలలో పాసై డిగ్రీలో చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ఎస్సీ షెడ్యూల్ కులాల శాఖ అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నల్ల చట్టాలను రద్దు చేయాలి-సిపిఐ



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి :మే 01**

మేడే 139 వ ఉత్సవాల సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో గురువారం సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూప్రపంచ కార్మికులారా ఏకంకండి ప్రపంచవ్యాప్తంగా 1886 సంవత్సరంలో 16 గంటల పని దినాన్న తగ్గించాలని, మూడు లక్షల మంది ప్రపంచవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సందర్భంలో అమెరికా చికాగోలు హే మార్కెట్లో దాదాపు 40 వేల మంది కార్మికులు సమ్మె దిగిన సందర్భంలో అక్కడి అమెరికా ప్రభుత్వం అణచివేయడానికి బుల్లెట్ల వర్షం కురిపించినారు ఆ గుండ్లకి గుండెలనిచ్చి, కార్మికులు తమ ప్రాణాలు పోతున్న లెక్క చేయని కార్మికులు ఆ పారే రక్తంలో తడిసిన ఈ ఎర్రజెండా అని అన్నారు. ప్రపంచ కార్మికులకు ఈరోజు అండగా ఉన్నది. కార్మికులు తమ హక్కుల కోసం తమ కోసం తమ శ్రమ దోపిడిని దోసుకున్న వారి పైన పోరాటాలు చేస్తున్నది ఈ ఎర్రజెండేనని అన్నారు. ఎంతోమంది కార్మికులు ప్రాణాలర్పించారు అని అన్నారు. ఇవాళ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల, కార్మిక హక్కులను కుదించడం 29 చట్టాలను తీసివేసి, నాలుగు నల్ల చట్టాలు పెట్టి కార్మికుల హక్కుల లేకుండా చూస్తున్నారు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మి వేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. అమాయక ఆదివాసీల పైన దాడులను వెంటనే నిలిపివేయాలి నక్సల్స్ ను శాంతి చర్చలకు పిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... భవిష్యత్తులో కార్మిక, కర్షక హక్కులు కాపాడడం కోసం మరెన్నో ఉద్యమాలు కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆరూరు, వేములకొండ, వెంకటాపురం, చిత్తాపురం, ముద్దాపురం, గోపరాజుపల్లి, నర్సాపురం, దుప్పల్లి, గ్రామాలలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్,బొడిగ సుదర్శన్, మేడి దేవేందర్,చొప్పరి వెంకటేష్,మచ్చ లక్ష్మీనారాయణ, కనకబోయిన ఆంజనేయులు, వేముల గోపి, ఏఐటియూసి ఆటో యూనియన్ అధ్యక్షులు నానంచర్ల వెంకటేశం,పోలేపల్లి రమేష్ ,ఆదిమూలం రమేష్,సుధగాని నవీన్,నరేష్, ఏఐటియూసి హమాలి సంఘం అధ్యక్షులు కందుకూరి సంజీవ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ శాఖ కార్యదర్శిలు నార్కట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి, పులిపలుపుల మల్లేశం, బత్తుల బిక్షపతి, చేగురి పాపయ్య, పోషబోయిన బొందయ్య, తదితరులు గ్రామాలలో జెండా ఆవిష్కరించి మే డే ఉత్సవాలును ఘనంగా నిర్వహించారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు త్వరితగతిన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

**బి ఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్ పటేల్**

**తేమ సాకుతో జాప్యం చేస్తున్న నిర్వాహకులు!**

**అకాల వర్షాలతో అన్నదాతల అవస్థలు!!**



**తొవ్వ, నెల్లికుదురు, మే 01**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కాంటాలు త్వరితగతిన నిర్వహించి రైతాంగాన్ని ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని నైనాల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని తెచ్చిన వెంటనే కాంటాలు జరిపి త్వరితగతినతరలిస్తామని చెప్పిన మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయి అన్నారు. గత 20 రోజులుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెస్తే తేమ సాకుతో రైతులను నానా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కాంటాలు జరిపిన ధాన్యాన్ని సైతం తరలించడంలో జాప్యం చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. అకాల వర్షాలు వస్తున్నందున అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉండకుండా అప్రమత్తం కావాలన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ త్వరితగతిన జరిగే విధంగా చర్యలు తీసుకునే వారన్నారు. ప్రస్తుతం పాలకులు, ప్రభుత్వ అధికారులు కొనుగోలు కేంద్రాల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ప్రమాదాలు జరిగితే పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. అదనంగా హమాలీ వర్కర్లను ఏర్పాటు చేసి కాంటాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన చేపడతామన్నారు. ఈ పరిశీలనలో నాయకులు బత్తిని అజయ్ గౌడ్, ఆకుల మల్లేష్ యాదవ్, నిమ్మ కంటి శ్రీనివాస్ రైతులు తదితరులు ఉన్నారు

## సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

**మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**తొవ్వ, నెల్లికుదురు, మే 01**



రాష్ట్రంలో పేద ప్రజలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ లతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ లో వర్తించని రోగులకు వైద్య సేవలు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించే లక్ష్యంతో సీఎం సహాయ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధితో ఆర్థిక నష్టాన్ని పూడ్చుకుని అప్పుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించడం కోసమే ఆరోగ్యశ్రీని రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల పెంపు చేసిందన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని రోగులు వారి ఖర్చుల వివరాలు, ఆధార్, రేషన్ కార్డు ఫోటో జత చేసి కార్యాలయంలో అందజేసి సీఎం రిలీఫ్ ఫండ్ పొందవచ్చు అన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తూల్ల నరేందర్, గుగులోతు భాస్కర్ నాయక్, మండల నాయకులు తుప్పుతూరి రాజు యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టే దేవేందర్ రెడ్డి, పల్లె యాకయ్య గౌడ్, బెల్లి నరసయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, వీరన్న నాయక్, కర్ర వెంకటరెడ్డి తదితరులున్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

శుక్రవారం 2 మే 2025 పేజీలు 2




# అక్రమ మట్టి పేరుతో ఇనుపరాయి తరలిస్తున్నారా ?

- మట్టి తరలింపు మాటున దాగిన అంతర్యం ఏమిటి?
- అధికారులు చర్యలకు ఎందుకు వెనుకడుతున్నారు...
- ఎవరి ప్రలోభాలతో ఈ దందా కొనసాగుతుంది
- పాత ఎన్ఓసీ ల తోనే అక్రమ మట్టి తవ్వకలు.
- గత ఇనుప రాయి లీజు భూములలో..
-అధికారులు మట్టి అనుమతి ఎలా ఇచ్చారు..?
- అందరూ అధికారులే...చర్యలేవి..?





**తొవ్వ,బయ్యారం,,మే 1**

మండలంలో గత కొన్ని నెలలుగా మట్టి దొంగలు అక్రమార్కులు, ఇనుపరాయి గుట్ట పరిసర ప్రాంతాలలోని చెరువులను,కుంటలను ఆసరా చేసుకొని ఉన్న ఇనుపరాయిని అక్రమ మట్టి తవ్వకాల ముసుగులలో తరలిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో అక్రమ మట్టి తవ్వకాలపై మండలంలో కుంటలు, చెరువులు తదితర ప్రాంతాలలో మట్టి దొంగలు అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్నట్లు మీడియా కథనాలు,సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా,సంబంధిత అధికారులకు మాత్రం చీమ కుట్టినట్టు కూడా లేకపోవడంలో ఆంతర్యం ఏమిటని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు.గతంలో సోలెంవారికుంట సమీప భూమి బయ్యారం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 202 లోని భూములలో ఇనుపరాయి లీజుదారుల 2004,2007 నుండి 2025,సంవత్సరం వరకు లీజు అనుమతులు పొంది,2007 నుండి 2009 సం,,వరకు మట్టి తవ్వకాలు జరిపిన ప్రాంతంలో గతంలో లీజు దారులు ఇనుప రాయి లారీల్లో ఆంధ్ర ప్రాంతంలోని జగ్గయ్య పేటకు జోరుగా ఇనుప రాయి తరిలించారు.కొంతమంది మట్టిని ఆసరా చేసుకుని అదే ప్రాంతంలో మట్టి చాటున ఇనుపరాయి తరలిస్తున్నారా అనే సందేహాలు పలువురు చర్చించుకుంటున్నారు.అనుమానాలు నివృత్తి చేయవలసిన,అక్రమాలకు అడ్డుకట్ట వేయవలసిన అధికారులు ఒకరి శాఖ మీద మరొక శాఖకు మీరే చర్యలు తీసుకోవాలని నోటీసులూ ఇచ్చుకుంటూ కాలం వెళ్లబుచ్చుతూ ఉన్నారు.సోలెంవారికుంట మట్టి దొంగలు జెసిబిలు,ట్రాక్టర్లు,మినీ లారీల సహాయంతో ఇనుపరాయిని,బయట ప్రాంతాలకు తరలించారా..అనే సందేహాలు నెలకొంటున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి వెనుక ఇనుపరాయి అక్రమ రవాణా చేశారా..లేదా..అనేది అధికారులు నోరు మెదిపితే కానీ అసలు విషయం తేటతెల్లం అయ్యేటట్లు లేదు.మట్టి దొంగల మట్టి అక్రమ రవాణాపై నేరుగా జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు మాత్రం రెవిన్యూ వారు ఇరిగేషన్,మైనింగ్ శాఖలు అంటూ ఇరిగేషన్ వారు రెవిన్యూ అంటూ,ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడంతో అసలు విషయం పక్కకు పడి ఇనుపరాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.దీనిపై పూర్తిస్థాయి సమగ్ర సర్వే చేసి సోలెంవారికుంట సమీపంలో గతంలో ఇనుపరాయి లీజులు ఉన్నాయా..ఒకవేళ ఉంటే సంబంధిత రెవిన్యూ అధికారులు,అదే ప్రాంతంలో మట్టితోలకాలపై ఎలా ఎన్ ఓ సి ఎలా ఇస్తారని పలువురు పలు రకాలుగా ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అసలు విషయం బయట పెట్టాలని, అక్రమ మట్టిదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేనియెడల పలు రాజకీయ పార్టీ నాయకులు, స్థానికుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కాకముందే, అధికారులు మౌనం వీడి చర్యలకు ఉపక్రమించాలని పలువురు కోరుతున్నారు.

### తహసీల్ దార్ వివరణ

దీనిపై బయ్యారం తహశీల్దార్ బి.విజయను వివరణ కోరగా ఈ మట్టి తవ్వకాలు మీడియా ద్వారా మా దృష్టికి వచ్చింది.దీనిపై సంబంధిత శాఖలు అయినా ఇరిగేషన్, మైనింగ్,అధికారులకు లేఖలు పంపినాము.అవి రాగేనే చర్యలు తీసుకుంటాం.ఎవరికి మండలంలో మట్టి తోలకాలపై అనుమతులు ఇవ్వలేదనీ అన్నారు.

# సాగు ప్రణాళిక ఖరారు

## యాసంగి సీజన్ ముగిసింది

**పెద్దపల్లి :**

యాసంగి సీజన్ ముగిసింది. వానాకాలం పంటల సీజన్ ప్రారంభం అవుతున్నది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంత విస్తీర్ణంలో ఏఏ రకాల పంటలను సాగు చేయనున్నారు.. ఆ పంటలకు ఎంత ఎరువులు అవసరం కానున్నాయి.. విత్తనాలు ఎన్ని కావాలి అనే విషయమై జిల్లా వ్యవసాయ శాఖాధికారులు సాగు ప్రణాళిక రూపొందించేందుకు కసరత్తు చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి రోహిణి కార్తె ఆగమనంతో వానాకాలం సీజన్ ఆరంభం కానున్నది. ఈ మేరకు 25 రోజుల ముందే సాగు ప్రణాళికను సిద్ధం చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి, వ్యవసాయ బావులు, బోరు బావులు, చెరువులు, కుంటల కింద 2,76,076 ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేయనున్నారని అంచనా వేశారు. వానాకాలంలో 2,72,678 ఎకరాల్లో సాగు కాగా, ఈ ఏడాది అదనంగా 3,368 ఎకరాల్లో సాగు పెరగనున్నట్లు అధికారులు అంచనా వేశారు. జిల్లాలో



అత్యధికంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలనే సాగు చేస్తున్నారు. వానాకాలంలో 2,12,500 ఎకరాల్లో వరి, 705 ఎకరాల్లో మొక్కజొన్న, ఐదెకరాల్లో పెసర, ఐదెకరాల్లో మినుము, 250 ఎకరాల్లో కంది, పదెకరాల్లో వేరుశెనగ, ఐదు ఎకరాల్లో నువ్వులు, 52,500 ఎకరాల్లో పత్తి, 10,086 ఎకరాల్లో మిర్చి, పసుపు, ఆయిల్ పామ్, కూరగాయల పంటలు సాగు కానున్నాయని అధికారులు అంచనా వేశారు. ఈ పంటల సాగుకు గాను 32,447 మెట్రిక్ టన్నుల యూరియా, 7,900 టన్నుల డీఏపీ, 23,453 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 6,331 పొటాష్ ఎరువులు, 600 టన్నుల సూపర్ సల్ఫేట్ ఎరువులు, మొత్తం 70,731 టన్నుల వివిధ రకాల ఎరువులు అవసరం అవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్క్‌ఫెడ్ వద్ద 9,663 టన్నుల ఎరువులు, ప్రైవేట్‌లో 8,478 టన్నులు, ఆయా సొసైటీల్లో 571 టన్నులు, వివిధ కంపెనీల గోడౌన్లలో 2,926 టన్నులు, మొత్తం 21,638 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి. వరి విత్తనాలు 53,125 క్వింటాళ్లు, పత్తి 1,31,250 ప్యాకెట్లు, మొక్కజొన్న 70.5 క్వింటాళ్లు, కంది 10 క్వింటాళ్లు, ఇతర పప్పు దినుసులు 1.6 క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. ప్రస్తుతానికి జిల్లాలో అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖాధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు.

# దంపు యార్డ్ తరలింపు కోసం అలకాపురి కాలనీవాసుల నిరసన ర్యాలీ

**కరీంనగర్ బ్యూరో, మే 01:** దంపు యార్డ్ ను వెంటనే తరలించాలని డిమాండ్ కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్ లోని అలకాపురి కాలనీ వాసులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుండి కోతిరాంపూర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఆటో నగర్ లో ఉన్న డంప్ యార్డ్ మా ప్రాంతానికి శాపంగా మారిందన్నారు . డంపు యార్డులో ప్లాస్టిక్, రబ్బర్ అంటించడం వలన రోజు వెలుబడే విష వాయువులతో చుట్టుపక్కన ఉన్న పది కాలనీల్లో చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళలు శ్వాసకోశఇబ్బందులతో, చర్మ వ్యాధులతో నిరంతరం బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాంపూర్ ప్రజల జీవనానికి సమస్యగా మారిన డంప్



యార్డ్ ను తక్షణం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే. రేసైక్లింగ్ మెషిన్స్ ద్వారా పునరుత్పత్తి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మా బాధలను అర్థం చేసుకొని వెంటనే డంప్ యార్డ్ తొలగింపు కోసం తగిన చర్యలు చేపట్టాలని కోరారు.డంపు యార్డ్ తో తాము పడుతున్న ఇబ్బందులను, సమస్యలను,బాధలను పట్టించుకోకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో అల్కాపురి కాలనీ ప్రజల తో పాటు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**

**: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి మే1:** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-05-2025 నుండి 01-06-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-



05-2025 నుండి 01-06-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఋ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఋ) థ ( ఎ), థ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-05-2025 ఉదయం 6:00 నుండి 01-06- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# జమ్మికుంట తహశీల్దార్ గా సిహెచ్ రాజు బాధ్యతల స్వీకరణ

**జమ్మికుంట, మే 1**

జమ్మికుంట మండల తహశీల్దార్ గా పనిచేసిన రమేష్ బాబు సాధారణ బదిలీలో భాగంగా శంకర పట్నం కు బదిలీ కాగా కరీంనగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాజు జమ్మికుంటకు బదిలీ అయ్యారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రాజు బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు తమ సమస్యలు ఉన్నట్లయితే నేరుగా కార్యాలయానికి వచ్చి తమను కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొన్నారు.



# పదవ తరగతి ర్యాంకర్లను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, మే 01 :** పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో



అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను రాష్ట్ర ఐటి, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గురువారం మంథనిలో అభినందించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పాగాల రసిత (558 మార్కులు), శ్రీమంతుల లోహిత (557 మార్కులు) లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యారంగంలో ప్రతిభ కనబరిచే బడుగు బలహీనవర్గాల విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారు కోరిన కళాశాలలోనే చదివే అవకాశాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విధానాలు సామాజిక న్యాయానికి అనుగుణంగా ఉండేలా, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# హెచ్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో ఏఎల్పిలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**రామగిరి, మే 02 :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని



మంగళవారం ఏఎల్పి గనిలో హెచ్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఉదయం జెండా ఎగురవేతతో ప్రారంభమైన కార్యక్రమంలో కార్మికుల హక్కులు, సంక్షేమంపై చైతన్యాన్ని సృష్టించేలా బ్రాంచ్ సెక్రటరీ బండారి క్రాంతి కిరణ్, బ్రాంచ్ ఆర్గనైజర్ సెక్రటరీ నామిని సంతోష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్‌లు ప్రసంగించి జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, "కార్మికులు దేశ అభివృద్ధికి ముఖ్యమైన బలమైన స్తంభమని, వారి హక్కుల పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ఉద్యమాలు అవసరం" అని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పాటు, గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**అమరుల స్ఫూర్తితో మేడే సంబరాలు**

**ముత్తారం,మే01:** మండలంలో మేడే సందర్భంగా కార్మికుల ఆధ్వర్యంలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు



ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. 1886 మే 1వ తారీఖునాడు అమెరికా నడిబొడ్డున చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ర్యాలీ పై ఆ ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కై నిర్దాక్షిణ్యంగా కార్మికులపై విచక్షనా రహితంగా కాల్పులు జరిపించి రక్తపుటేరులు పారించారు. అయినా సరే కార్మికులు పనిగంటలు తగ్గించాలని ఉద్యమాన్ని ఉధృతి చేశారు. ఎట్టకేలకు అమెరికా ప్రభుత్వం దిగొచ్చి పనిగంటలు తగ్గించారు. ఈ పోరాటంలో అసువులు బాసిన కార్మిక అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే 1 వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు...అని మేడే విశిష్టత గురించి వివరించారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో ఉన్న సంఘటిత అసంఘటిత కార్మికులకు అనేక విషయాలలో చేయూతనిస్తూ వారి భద్రతకు భరోసా కల్పించిందని ఆయన గుర్తు చేశారు. కార్మికులను కంటికి రెప్పలా కాచుకున్న ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని ఆయన అన్నారు. ఇప్పుడే కాదు ఎప్పుడైనా కార్మికులకు అండగా ఉంటూ వారి తరపున ఎటువంటి పోరాటానికైనా బి ఆర్ ఎస్ పార్టీ బి.ఆర్.టి.యు అండగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాయకులు పాల్గొన్నారు.